# కెసిఆర్ క్రికెట్ ఫైనల్ టోర్నీకి మంత్రికి ఆహ్వానం

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**
ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కెసిఆర్ క్రికెట్ టోర్నీ మార్చి 3వ తేదీన ఫైనల్‌కు చేరనుంది. ఇందులో భాగంగా టోర్నీ నిర్వాహకులు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డితో కలిసి ఆదివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫైనల్స్‌లో జగదేవ్‌పూర్, ఉప్పల్ జట్లు తలపడనున్నట్లు పేర్కొన్నారు. అదేరోజు గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఫైనల్స్ మ్యాచ్‌కు మంత్రి హరీష్‌రావు హాజరవుతానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, యువజన నాయకులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

# కిటకిటలాడిన మల్లన్న ఆలయం

**కొమురవెల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** కొమురవెల్లి మల్లికార్జునస్వామి వారి క్షేత్రం 6వ ఆది వారం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. 50 వేల మంది భక్తులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి సన్నిధిలో తమ మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు శనివారం ఉదయం నుంచి మల్లన్న క్షేత్రానికి చేరుకున్నారు. భక్తులు ప్రైవేటు,అలయ నిర్వహణలో ఉన్న దాతల గదులను అద్దెకు తీసుకుని రాత్రికి బస చేశారు. అనంతరం అదివారం వేకువ జామునే నిద్రలేచి కోనేటీలో పవిత్ర స్నానాలు అచరించారు.స్వామి వారి దర్శించుకోవడంతో పాటు బలిజే మేడలమ్మ, గొల్ల కేతమ్మ, గుట్టపై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, బోనం, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కొరికలు తీర్చాలని స్వామి వారిని వేడుకున్నారు. స్వామి వారి దర్శనం కోసం వస్తున్న భక్తులకు ఎలాంట ఇబ్బందులు తలెత్తకుండా అలయ ఈవో బాలాజీ, చైర్మన్ గీస బిక్షపతి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.



బడంపేటలో రాచన్నస్వామిని దర్శించుకుంటున్న మంత్రి హరీష్‌రావు

## బడంపేట జాతర మహోత్సవాలు ప్రారంభం

### -హాజరైన మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** అమ్మవార్ల సమేతంగా కొలువున్న రాచన్నస్వామి, మల్లికార్జునస్వామి వార్లను ఆర్థిక, ఆరోగ్య శాఖమాత్యులు తన్నీరు హరీష్‌రావు ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలం బడంపేటగ్రామంలో కొలువున్న రాచన్నస్వామి, భ్రమ రాంబ మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం కావడంతో మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు ఆలయానికి చేరుకోగా ఆలయ అధికారి శివ రుద్రయ్యస్వామి బిఆర్ఎస్ నాయకులు, కళాకారులు బ్యాండ్ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ తన్వీర్,ఆలయ కమిటి చైర్మన్ రాజుస్వామి, ఇఓ శివరుద్రయ్యస్వామి, ధర్మకర్తలు కొబ్బాజి వీరేశలింగం, కోహీర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నరసింహులు యాదవ్, మొగుడంపల్లి జడ్పీటిసి సభ్యులు అరుణ విజయమోహన్‌రెడ్డి, నాయకులు నామ రవికిరణ్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జహీరాబాద్ డిఎస్‌పి రఘు, సిఐ తోట భూపతి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

## పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ. 7 లక్షలు ఇస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** నియోజవర్గంలోని దళితులకు దళితబంధు, అర్హులైన పేదలకు ఇళ్లు కట్టుకోవడానికి రూ.7 లక్షలు ఇస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అంటూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు మంత్రి కేటిఆర్‌కు సవాల్ విసిరారు. ఆదివారం దుబ్బాక పట్టణంలోని చెల్లాపూర్ వార్డులో ప్రజాగోస బీజెపి భరసో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ దుబ్బాక నియోజకర్గపై చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. చెల్లాపూర్ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రాజెక్ట్ కాలువ నీటి సమస్య ఉన్నదని రైతులు కోరారు. సంబంధిత అధికారలతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేషగౌడ్, మెదక్ పార్లమెంట్ కన్వీనర్ సంతోష్, ఎంపిటీసీ పరికి రవి, తిరుమలరెడ్డి, చెల్లాపూర్ కనకరాజు పాల్గొన్నారు.

## గంగాపూర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

**కొండాపూర్ ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** కొండాపూర్ మండలం గంగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన చత్రపతి శివాజీ మహ రాజ్ విగ్రహావిష్కరణ కార్యాక్రమంలో డిసిసిబి ఉపాధ్యాక్షులు పట్నం మాణిఖ్యం పాల్గొని కొబ్బరికాయ కొట్టారు. కార్యాక్రమంలో యోగి సిద్దేశ్వర సిద్దాంతి, బద్రిపూర్, పులిమామిడి రాజు, ఎంపిపి మనోజ్‌రెడ్డి, వైస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ నర్సింలు, పోన్న శంకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగారెడ్డి, బిఆర్ఎస్ నాయకలు ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

## మామూళ్లు ఇస్తే అక్రమ రవాణను అడ్డుకునేవారే లేరు

### అక్రమ రవాణాదారుల రహస్య సంభాషణలు

**బెజ్జంకి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిర్మాణాలైనా లేక ప్రైవేటు నిర్మాణాలైనా తాత్కాలికంగా ఇసుక రవాణాను నిలిపి వేసి అధిక ధరలు నిర్ణయించిన తర్వాతనే ఇసుకను రవాణా చేయాలని మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో గల ఇసుక రవాణాదారులు సిండికేట్‌గా ఏర్పడి సామాన్యులకు ఇసుకను తక్కువ ధరకు అంద కుండా అందని ద్రాక్షగా మార్చేందుకు రహస్యంగా మంతనాలు చేస్తున్న అడియో అదివారం మండలంలో చక్కర్లు కొట్టింది.గత కొద్ది నెలలుగా గాగాల్లాపూర్ గ్రామ శివారులోగల మోయతుమ్మెద వాగునుంచి ఇసుకను అక్రమంగా అందినకాడికి దోచుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారి దాహార్తి మాత్రం తీరడం లేదు. ఇసుక అక్రమ రవాణాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం మండల ప్రజలను అశ్చర్యానికి గురి చేస్తుంది.

**పోలీసులను చూసుకుంటే సరిపోద్ది**

అదివారం ఇసుక అక్రమ రవాణాదారులు సిండికేట్‌గా ఏర్పడి చర్చించుకున్న సంభాషనల్లో ప్రధానంగా పోలీసులకు ప్రతి నెల ట్రాక్టంకు రూ.2 వేల చొప్పున రూ.50 వేలు మామూళ్లు ఇస్తే సరిపోతుందని ఎస్ఐ కాకుంటే సీఐ వరకు మనకు సంబందాలున్నాయని చర్చించడం ప్రధానంగా వినిపిస్తుంది. పోలీసులను చూసుకుంటే ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే అధికారులే ఉండరని..ఇసుకనుఅడ్డుకోవద్దని మంత్రి నెంచి సీపీకీ అదేశాలున్నాయని చర్చించడం పెను దుమారానికి తెరతీస్తుంది. ఇదిలా ఉండగామండల కేంద్రంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నరేష్‌రెడ్డి గత పదిహేను రోజుల నుంచి సుదీర్ఘ సెలవుల్లో ఉండగా ఇదే అదునుగా ఇసుక అక్రమ రవాణాదారులు క్రింద స్థాయి సిబ్బందితో ఒప్పందం కుదుర్చుకొని ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులుమండల పోలీసు వ్యవస్థపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## హుస్నాబాద్‌లో బిసి భవన్ ఏర్పాటు చేయాలి

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లో బిసి భవన్‌తో పాటు బిసి ఫంక్షన్‌హాల్,బిసి స్టడీ సర్కిల్లను వెంటనే మంజూరు చేయాలని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిల సమస్యల పరిష్కారం కోసం రూ 2వేల కోట్లు మంజూరు చేయాలని ఇటీవల ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు విన్నవించామని హక్కులను సాధించుకునేందుకు బిసి కుపకులాలు అన్ని ఏకమై ముందుకు రావాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఇదివరకే ఎస్సి,మైనారిటీ భవనాలకు రెండు,రెండు కోట్లతో భవనాలు ప్రభుత్వం కట్టిస్తుందని గుర్తుచేశారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా బిసి విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన స్కాలర్‌షిప్స్,ఫీజ్‌రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు.లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనకు సిద్దమౌతున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెల్దండి సంతోష్,నాయకులు రాంప్రసాద్,వరియోగుల అనంతస్వామి,పోలోజు రాజేందర్,కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు, సమావేశానికి హాజరైన కురుమ సంఘం సభ్యులు

# దొడ్డి కొమురయ్య పోరాటం, ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక

### ఆర్థిక మంత్రి హరీష్‌రావు

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**
తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పోరాటం, ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకని ఆర్థిక మంత్రి టి.హరీష్‌రావు అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో ఏర్పాటుచేసిన దొడ్డి కొమురయ్య కాంస్య విగ్రహన్ని, జిల్లాలోని శాసనసభ్యులు, ఎంపిలు, కురుమ సంఘం నాయకులతోకలిసి మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. అనంతరం ఆమర మాట్లడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విదంగా, ఎకరంన్నర స్థలంలో కురుమ సంఘం భవనం నిర్మాణంతో పాటు, కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. త్వరలో మెదక్ లోనూ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దొడ్డి కొమురయ్య, దొరల గడీలను బద్దలు కొట్టి, ఉద్యమానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. రాష్ట్రంలోని కురుమ సంఘం సభ్యులకు 11వేల కోట్లతో గొర్రెల పంపిణి చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలోని ఏరాష్ట్రంలో కూడ ఇలాంటి పథకాలు ఆమలు చేయడంలేదని అన్నారు. హైదరబాద్‌లో నిర్మిస్తున్న కురుమ సంఘం ఆత్మగౌరవ భవనం రెండునెలల్లోగా పూర్తి చేస్తామని అన్నారు.రెండు లక్షల మందితో సభపెట్టి ప్రారంభోత్సవ కార్యాక్రమం నిర్వహిస్తామని అన్నారు.రెండోవిడత గొర్రెల పంపిణిని రాబోయో శ్రీరామనవమి అనంతరం పంపిణి కార్యాక్రమాన్ని చేపట్టి పూర్తి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం బిసిలపట్ల వివక్ష చూపుతుందని అన్నారు. ఇప్పటికి కేంద్రకెబినెట్‌లో బిసి మంత్రిత్వ శాఖ లేదని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, మానిక్‌రావు, రాష్ట్ర చేనేత అబివృద్ది సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు ఎ.మల్లేశం, జిల్లా అధ్యక్షులు బి.పుష్పనాగేష్, ప్రధాన కార్యాదర్శి దాసుగారి కిష్టయ్య, నాయకులు రాజమల్లయ్య,ఎల్లయ్య,సారమల్లేశంకర్ణాటక మాజీ మంత్రి రేమన్న తదితరలు పాల్గోన్నారు. అంతకు ముందు మామిడిపల్లి గ్రామపరిధిలో నిర్మించనున్న కురుమ సంఘం భవనం నిర్మాణానికి మంత్రి భూమీ పూజ నిర్వహించారు.

# గోసంద్రం చెరువును కోమటి చెరువులా మారుస్తాం

### ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**
మెదక్ పట్టణంలోని మాతా, శిశుసంరక్షణ కేంద్రం ప్రక్కన రూ.24 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్‌కు, రూ.1 కోటితో ఏర్పాటు చేసే డీఈఐసికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదివారం భూమి పూజ చేశారు. అనంతరం 27వ వార్డులో అంబేద్కర్ కాలనీలో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను ప్రారంభించారు. అలాగే గోసంద్రంచెరువులో బోటింగ్‌ను అందుబాటులో తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ జనవరిలో పరిశీలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల సేవల విషయంలో 33 జిల్లాల్లో మెదక్ మొదటి స్థానంలో ఉందని అభినందనలు తెలిపారు. బిడ్డ పుట్టినప్పుడే కేసీఆర్ కిట్ ఇస్తున్నామని, ఇప్పుడు న్యూట్రిషన్ కిట్‌ను కూడా ప్రారంభించామన్నారు. ప్రస్తుతం 9 జిల్లాల్లో అమలు చేస్తున్నామని, త్వరలో అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని, ఇందు కోసం 250 కోట్లు బడ్జెట్‌లో పెట్టుకున్నామన్నారు. నేడు ప్రారంభించిన క్రిటికల్ కేర్ యూనిట్ వల్ల హైదరాబాద్ వెళ్లకుండానే అత్యవసర సేవలు ఇక్కడ అందుతాయన్నారు. దీనివల్ల ఎంతోమంది ప్రాణాలు కాపడటం సాధ్యమవుతుందన్నారు. ఆప్యాయతతో



గోసంద్రం చెరువులో బోటింగ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, చిత్రంలో మంత్రి హరీష్‌రావు

చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కంటి వెలుగు ఎంతోమంచి కార్యక్రమం అని, ఎవరు అడగకున్నా గల్లీకే వైద్యులు వచ్చి పరీక్షలు చేస్తున్నార న్నారు. దగ్గరిచూపు సమస్య ఉంటే వెంటనే ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఇస్తున్నామని, దూరపు చూపు ఉంటే ఆర్డర్‌చేసి మూడు, నాలుగు వారాల్లో పంపిస్తామన్నారు. ఎమ్మెల్యే, ప్రజలకోరిక ప్రకారం మెదక్‌కు ఈ ఏడాది మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ మంజూరు చేస్తామన్నారు. మెదక్‌ను జిల్లా చేశామని, రైలు తెచ్చుకున్నామన్నారు. గోసముద్రం చెరువును సిద్ధిపేట కోమటి చెరువులాగా చేయాలని అడుగుతున్నారని, మీకోరిక ప్రకారం రూ.10 కోట్ల మంజూరు చేస్తామన్నారు.

దీంతో చెరువును సుందరీకరించి మెదక్ పట్టణానికి బహుమతిగా అందిస్తామన్నారు. త్వరలోనే కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను సీఎం చేతుల మీదుగా ప్రారంభింకుందమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు ప్రతిమ సింగ్, ఇఫ్కో దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి : ఎంపిపి

**కోహెడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని.. కలిసికట్టుగా పోరాటం చేస్తే విజయం సునాయాసంగా దక్కుతుందని ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. అదివారం జరిగిన పద్మశాలి సమ్మేళనంలో అమె పాల్గొని మాట్లాడారు.పద్మశాలీలు ఐక్యతకు నడుము బిగించాలని అప్పుడే అనుకున్న స్థాయికి చేరుకుంటారని తెలిపారు. మానవజాతికి మనుగడ నేర్పిన నేతన్న కుటుంబలో పుట్టిన మనం గర్వపడాలన్నారు. నేతన్న అకలి చావులకు బలవుతున్న వృత్తిని మరవకుడంం గౌరవాన్ని నాలుగు దిశలా చాటుతున్నారని తెలిపారు. పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగుతూ రాజకీయంగా ఎదగాలన్నారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ మాట్లాడుతూ పద్మశాలీల అర్థిక అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వృతిపరమైన సేవలను అందుబాటులోకి తీసుకవచ్చి పద్మశాలి ఐక్యతకు పాడుపడతానన్నారు. అంతకు మండల కేంద్రంలో వెంకటేశ్వర గార్డెన్ నుంచి మల్లన్న టెంపుల్ చౌరస్తా వరకు పెద్ద ర్యాలీ నిర్వహిచారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు గోరిట్యాల లక్ష్మణ్, మెతుకు సత్యం, పాము సత్తయ్య, వెల్దండి సతీష్, బూర మల్లేశం, ఎండిపిడిఓ మధుసూదన్, కోమటి సత్యనారాయణ, గాజుల భగవాన్, జయ కృష్ణ, గోవింద సురేష్, మల్లేశం,వేముల వీరాస్వామి, కొక్కుల రమేష్, గోలి శ్రీనివాస్, వెల్లి రాజేష్, గోవింద సునీల్, గోరిట్యాల వేణు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి కీర్తి



మాట్లాడుతున్న వీరయ్య

## కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న పాలకులు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య

**సిద్ధిపేట రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** పాలకులు అనుసరిస్తున్న సరళీకృత అర్థిక విధానాలు పేదలపై భారాలు మోపుతూ కార్పోరేట్ల సంస్థలకు కొమ్ము కాస్తున్నారని సీపీఎం టి.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. సీపీఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం అదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన పాల్గొని మాట్లాడారు. దేశంలోని సంపదను, ప్రభుత్వ రంగాన్ని మొత్తం కార్పోరేట్ శక్తులకు అప్పగించి సంపదనంతా దోచి పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడం మూలంగా ప్రజాఅస్తులకు రక్షణలేకుండా పోయిందన్నారు. ప్రైవేటీకరణ విధానాలు పేదలను మరింత పేదలుగా మార్చుతున్నాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. సీపీఎం అధ్వర్యంలో భవిష్యత్‌లో జరిగే పోరాటాలలో ప్రజలు పెద్దఎత్తున్న పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు చుక్క రాములు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి తదితరులు మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు అముదాల మల్లారెడ్డి, దాసరి కళావతి, రాళ్లబండి శశిధర్,శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఎల్లయ్యచ గొడ్డుబర్ల భాస్కర్, యాదగిరి, చొప్పరి రవికుమార్, అమ్ముల బాలనర్సయ్య, అరుణ్‌కుమార్, యాదగిరి, దాసరి ప్రశాంత్, రాళ్లబండి నాగరాజ్, మామిడాల కనకయ్య, శిరీష, అరవింద్ పాల్గొన్నారు.

# అమ్మవారి నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల

**పాపన్నపేట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**
ఏడుపాయల్లోని దండకారణ్యంలో స్వయంభూవుగా కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న వనదుర్గా భవానిమాత ఆలయ పరిసరాలను అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరిన భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన పూజలు, ఒడిబియ్యం సమర్పించారు.

అర్చకులు వేకువ జామున అమ్మవారికి అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలు, పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఇఓ సార శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.





వనదుర్గమకు పూజలు చేస్తున్న అర్చకులు, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

## వడ్డెర కులస్తుల సమస్యలను పరిష్కరించాలి

### టి.వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలమల్లు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
వడ్డెర కులస్తుల సమస్యలను పరిష్కరించి..న్యాయం చేయాలని లేని పక్షంలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని టి.వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలమల్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో అదివారం ఏర్పాటు చేసిన జిల్లా వడ్డెర సంఘం కార్యవర్గ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. వడ్డెర కులాన్ని ఎస్టీగా గుర్తించి అభివృద్ధికి సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని ప్రాజెక్టులలో పునాది తీసిన వడ్డెరకులస్తులను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వడ్డెర కులస్తులకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. అసెంబ్లీ సమావేశాలల్లో వడ్డెర కులస్తుల సంక్షేమంపై చర్చించకపోవడం సరికాదన్నారు. మునుగోడు ఎన్నికల సమయంలో వడ్డెర కులస్తులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. వడ్డెర కులస్తుల జీవనోపాధి కోసం బ్యాంకు నుంచి రుణాలు ఇప్పించాలన్నారు. వడ్డెర కులస్తుల సమస్యల పరిష్కారంలో చిన్న చూపు చేస్తే దశల వారిగా అందోళనలు చేస్తామన్నారు. అనంతరం వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులుగా ఇరగదిల్ల తిరుపతిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటిపులి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పల్లపు అశోక్, గుండికోట కుమార్, ప్రచార కార్యదర్శి ముద్దగుల చెన్నయ్య, రాష్ట్ర కార్మిక శాఖ ప్రధాన కార్యదర్శి పిట్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు కొడుదల శ్రీను, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఆలయానికి ఉదయం నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈఓ మోహన్‌రెడ్డి, ఆర్చకులు శ్రీనల్లపోచమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, పంచామృతాభిషేకం, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు ఒడి బియ్యం పోసి, పూజలు నిర వ్రహించి, మొక్కులు తీర్చుకున్నారు. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈఓ సిబ్బందితో తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, గ్రామ పెద్దలు బండి సాయాగౌడు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## సిద్దిపేటలో పర్యటించిన హెచ్‌యుడిసిఓ బృందం



సిద్దిపేటలో పర్యటిస్తున్న హెచ్‌యుడిసిఓ బృందం

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి అవాసన్ యోజన పథకంలో భాగంగా అదివారం లబ్దిదారుల ఎంపికలో పట్టణంలో ప్రత్యేక సర్వేను చేపట్టారు. సర్వే అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సిద్దిపేట పురపాలక సంఘం డిపిఆర్ ప్రతిపాదనలను పంపించారు. అందులో భాగంగా అదివారం హౌజింగ్ అండ్ అర్బన్ డెవలఫ్‌మెంట్ కార్పోరేషన్(హెచ్‌యుడిసిఓ) బృందం సభ్యులు సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు, కమిషనర్ రవీందర్‌రెడ్డిలతో కలిసి పర్యటించారు. పట్టణంలోని 2,3,11,31 వార్డులలో నేరుగా లబ్దిదారుల స్వగృహాలకు వెళ్లి వారి గృహాలను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు వంగ రేణుక తిరుమల్‌రెడ్డి, నాయిని చంద్రం, దాసరి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్ యాదవ్, సాకి బాల్‌లక్ష్మీ అనంద్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## మెదక్ పట్టణంలో సోషల్ మీడియా వర్క్ షాప్ నిర్వహణ



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**మెదక్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ సందీప్ ఆధ్వర్యంలో ఆదివారం సోషల్ మీడియా వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యమని, అదేవిధంగా సోషల్ మీడియాను వేదికగా చేసుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎండగడుతూ వారి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ శ్రీ వెంకటరమణ, మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు, అసెంబ్లీ కన్వీర్లు, ఐటీ సెల్ టీం పాల్గొనడం జరిగింది.

## బీరప్ప స్వామి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి

**సంగారెడ్డి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** బీరప్ప స్వామి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాపు మల్‌శెట్టి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ మండలం రుద్రారం గ్రామంలో గొల్లకుర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన బీరప్ప స్వామి కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గొల్లకుర్మలను ఎస్టీ జాబితాలో కర్ణాటక ప్రభుత్వం చేర్పించిందన్నారు. అలాగే తెలంగాణలోనూ ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. కాగా రుద్రారం గ్రామంలో బీరప్ప కల్యాణోత్సవం గొల్లకుర్మలు ఘనంగా జరిపారు.కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాలవారు హాజరై భజన కీర్తనలు చేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు. గ్రామంలో చిన్న పెద్దలు ఆనందోత్సవాలతో సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీసభ్యులు పి.సుధాకర్‌రెడ్డి,జిల్లా గొర్రెల పెంపకందారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గోవింద్‌యాదవ్, బిజేపీ జిల్లా నాయకులు సాయిరాం, వైఎస్ఆర్ టీపీ నాయకులు మల్లారెడ్డి,నారాయణఖేడ్ తాలుకా అధ్యక్షులు ఓం ప్రకాష్, గ్రామ సర్పంచ్ సువర్ణ ప్రభాకర్,అన్నదాత విఠల్‌రెడ్డి, దశరథ్, గట్టు మారుతి, భూంగోండ,అడవిగోండ,సంగారెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



భూలక్ష్మి మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

## చెట్టుపై నుండి పడి మహిళ మృతి

**వర్గల్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):** చెట్టుపై నుండి పడి ఓ మహిళ మృతిచెందిన సంఘటన వర్గల్ మండలం నాచారం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నాచారం గ్రామానికి చెందిన కాయిత భూలక్ష్మి(55), బండ్ల వాణి, కొట్టాల కళమ్మ, బండ్ల భాగ్యమ్మలు ఆదివారం ఉదయం వారి చింత చెట్ల నుండి చింతకాయ తెంపడానికి గ్రామ పొలిమేరలోకి వెళ్ళారు. అక్కడ చింతకాయ తెంపుతుండగా కాయిత భూలక్ష్మి చెట్టుపై నుండి కాలుజారి కింద పడగా తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు.

## డంపింగ్‌యార్డులో చెలరేగిన మంటలు



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

**గజ్వేల్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పిడిచెడ్ రోడ్డులో గల డంపింగ్‌యార్డులో ప్రమాదవశాత్తు పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఆదివారం మధ్యాహ్నం డంపింగ్‌యార్డులో మంటలు చెలరేగడంతో పెద్దఎత్తున పొగ కమ్ముకుంది. దీంతో గజ్వేల్-పిడిచెడ్ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు. మంటలతో వచ్చిన పొగ వల్ల రోడ్డు కనిపించలేదు. విషయం తెలుసుకున్న మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ బాలకృష్ణ అక్కడికి చేరుకొని పరిశీలించగా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పుతున్నారు. డంపింగ్‌యార్డులో చెలరేగిన మంటలు పూర్తిగా ఆర్పడానికి చాలా సమయం పడుతుందని సిబ్బంది పేర్కొన్నారు. గతంలో సైతం ఇదే తరహాలో డంపింగ్‌యార్డులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోవడం వల్ల మున్సిపాలిటీ ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్ బొగ్గుల చందు పరిశీలించారు.

## చింత ప్రభాకర్ ఆరోగ్యం బాగుండాలని ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:**
రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింత ప్రభాకర్ సంపూర్ణ అయురారోగ్యాలతో ఉండాలని సంగారెడ్డిలోని ఎఫ్ఆర్ఎసలోని దేవాలయంలో స్తానిక బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 కొబ్బరి కాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసిబి ఉపాధ్యాక్షులు పట్నం మాణిక్యం,మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి,డిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రజలను భయాందోళనలకు గురి చేయడం తగదు

ఎమ్మెల్యే రఘునందన్‌రావు



విలేకరులతో మాట్లాడుతున్న గ్రామస్తులు

**దుబ్బాక, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**
గుండాలను తయారు చేసి ప్రజలను భయాందోళనలకు గురి చేయడానికే నీకు ఎమ్మెల్యే పదవి కట్టబెట్టిందని అక్బర్‌పేట-భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామస్తులు రఘునందన్‌రావుపై అగ్రహం వ్యక్తం చేశారు. అదివారం గ్రామస్తులు విలేకరులతో మాట్లాడారు. బొప్పాపూర్‌లో బిఆర్ఎస్ జెండా అవిష్కరణ కార్యక్రమానికి రావాల్సిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి రాకముందే బిజెపి కార్యకర్తలు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చి గుండాల్ల వ్యవహారించడం సరికాదన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎంపికి విన్నవించి పరిష్కరించుదామంటే బిజెపి కార్యకర్తలు గుండా రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. తన స్వంత గ్రామమైన బొప్పాపూర్ అభివృద్ధిని ఎమ్మెల్యే రఘునందన్‌రావు కోరుకోకపోవడం సిగ్గుచేటన్నారు. బిజెపి కార్యకర్తలను గుండాలను వివిధ ప్రాంతాల నుంచి తెప్పించి గ్రామ ప్రజలను భయాందోళనలకు గురి చేయడం ఎమ్మెల్యేకు తగదన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా ముందుకు రావాల న్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**యాలాల ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** యాలాల మండలం అగ్గనూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అట్టహాసంగా జరుపుకున్నారు. 2003-2004 విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు అప్పట్లో తమకు విద్యా భోదన చేసిన ఉపాధ్యాయ బృందంతో కలిసి పాఠశాలలో జరుపుకున్న ఆత్మీయ సమ్మేళనం టీనేజిలో క్లాస్ రూంలల్లో జరిగిన సంఘటనలు గుర్తు చేశాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వ అనుభూతిని కలిగించిందని సంతోషం వ్యక్తం చేశారు.

**శరత్ సిటీ క్యాపిటిల్ మాల్‌లో కొత్త టామీ హిల్‌ఫిగర్ ట్రావెల్ గేర్**

లగేజీ,బ్యాక్‌ప్యాక్‌లు,బిజినెస్ కేస్‌లు,వ్యాలెట్లతో కూడిన ప్రత్యేకమైన టామీ హిల్‌ఫిగర్‌ట్రావెల్ గేర్‌ను బ్యాగ్ లైన్స్‌హైదరా బాద్‌కు తీసుకువస్తోంది. బ్రాండ్‌కాన్సెప్ట్ లిమిటెడ్‌కు చెందిన రిటైల్ బ్రాండ్.నగరంలోని వైట్ ఫీల్డ్స్ ప్రాంతంలో విలాసవంతమైన కొత్త స్టోర్‌తో దక్షిణభారతదేశానికి తన పాదముద్రను విస్తరించింది. హైటెక్‌సిటీలోని శరత్‌సిటీ క్యాపిటల్ మాల్ మొదటి అంతస్తులో ఉన్న ఈ కొత్తస్టోర్‌లో ట్రెండీ లగేజీ హ్యాండ్ బ్యాగులు, వాలెట్లు, ఫ్యాషన్ యాక్సెసరీస్ అందుబాటులో ఉన్నాయి.

**స్టూడెంట్స్ చాంఫియన్‌షిప్ విజేతలను వెల్లడించిన లీడ్**

స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులో ఉన్న ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన స్టూడెంట్ చాంఫియన్‌షిప్ విజేతలను వెల్లడించడానికి విచ్చేసిన లీడ్ కోఫౌండర్ సీఈఓ సుమీత్ మహతా ఈ సందర్భంగా మాట్లాడుతూ అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ తమ లీడ్ చాంఫి యన్‌షిప్ 2022 విజేతలను వెల్లడించిదానికి చాలా సంతోషంగా ఉందని లీడ్ పవర్డ్ స్కూల్ విద్యార్థులకోసం ప్రత్యేకమైన జాతీయస్థాయి వేదిక ఇది.

# కిష్టారెడ్డిపేటలో ఆగని అక్రమ నిర్మాణాల జోరు

**ప్రభుత్వ ఖజానాకు భారీ గండి**
**ప్రజాప్రతినిధుల అండతో నిర్మాణదారులు**
**రాజకీయ ఒత్తిళ్లతో చోద్యం చూసున్న అధికారులు**
**అధికారుల తీరు మారలేదు**



అక్రమంగా నిర్మిస్తున్న భవనం దృశ్యం

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**
అమీన్‌పూర్‌మండలం కిష్టారెడ్డిపేట గ్రామ పంచాయతీ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారుతుంది. ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధుల అండతో నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు. తీసుకున్న అనుమతి ఒకటైతే నిర్మాణం మరొకలా చేస్తూ పూర్తిగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. తమకున్న డబ్బు బలంతో ప్రభుత్వ అధికార యంత్రాంగానికి సవాల్ విసురుతున్నారు. తీసుకున్న అనుమతి జీ ప్లస్ టు వరకైతే ఎదేచ్ఛగా ఐదారు అంతస్తుల నిర్మాణాలను పూర్తి చేస్తున్నారు. ఎటు చూసిన నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్థుల భవనాలు నిర్మాణాలు శరవేగంగా బరుగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలను అపాల్సిన పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ళతో చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమ నిర్మాణాలు మరింతగా విస్తరించి ప్రభుత్వ ఖజానాకి భారీ గండి కొడుతున్నాయి. వ్యవహారమంతా ఆ ప్రజాప్రతినిధి కనుసన్నల్లోనే ఆది నుంచి అక్రమ నిర్మాణాల విషయంలో కిష్టారెడ్డిపేట పంచాయతీ పని తీరు వివాదాస్పదమే పంచాయితీ పాలకవర్గంలోని ఓ ప్రజాప్రతినిధి కనుసన్నల్లోనే ఈ వ్యవహారాన్నీ సాగుతున్నట్లు జోరుగా పుకార్లు చేస్తున్నారు.

ఇక్కడ పంచాయతీ పాలకవర్గంలోని ఒకరిద్దరు ప్రజాప్రతినిధుల నిర్మా ణాల తంతు పూర్తిగా సాగుతున్నయన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంచాయతీ పరిధిలో 300చదరపు మీటర్లు అనగా సుమారు 358చదరపు అడుగుల లో నిబంధనల ప్రకారం జీ ప్లస్ టూ వరకు అనుమతులు ఇవ్వోచ్చు. కానీ ఇక్కడ గతంలో పని చేసిన పంచాయతీ అధికారి దుర్గానగర్‌లో జీప్లస్ త్రీ నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం గమనార్హం. అనుమతులు సైతం సదరు పంచాయతీ కార్యదర్శి జోనల్ బదిలీలో భాగంగా బదిలీ అయిన తరువాత పాత తేదీల్లో అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. నిబంధనాలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చినా ఇప్పటి వరకు జిల్లా పంచాయతీ అధికారులు సదరు కార్యదర్శిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది పంచాయతీలో అన్నీ తానే నడిపే ప్రజాప్రతినిధి కనుసన్నల్లోనే సదరు నాయకుడిఒత్తిళ్ళతో ఇష్టరీతిగా ఇండ్ల నిర్మాణ అనుమతులు మంజూరు చేసినట్లు సమాచారం. గతంలో ఇదే పంచాయతీ పాలకవర్గంపై రెండు సార్లు జిల్లా యంత్రాంగం అనర్హత వేటు వేయడం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయినా అవేవి పట్టని పాలకవర్గం అధికారులపై ఒత్తిడి తెచ్చి మరి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారన్న చర్చలు జోరుగా సాగుతుంది.

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొండి**

కిష్టారెడ్డిపేట జీపీపరిధిలో 30పైగా భారీ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గతంలో జిల్లా పంచాయతీ అధికారి నేతృత్వంలో పెద్ద స్థాయిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతల పర్వం మొదలు పెట్టారు. కూల్చివేతల పర్వం మొదలుపెట్టిన గంటల సమయంలోనే ఉన్నతాధికారులకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధుల నుండి వత్తిళ్ళు రావడంతో కూల్చివేతల కార్యక్రమాన్ని నిలిపివేశారు. నిర్మాణదారులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు రాజకీయ వ్యక్తులకు తలొగ్గకుండా తమ నిధులను సక్రమంగా నిర్వహించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

## బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

-హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు.ఆదివారం రోజున మండలంలోని వంగరామయ్యపల్లి గ్రామంలో 20లక్షలతో నిర్మంచనున్న గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల అభివృద్దే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుం దని,రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికే నిధులు కేటాయి స్తున్నారన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమం ద్వార నియోజకవర్గంలో దాదా పు అనిన గ్రామాల కు మంచినీరు అందిస్తున్నామన్నారు.ఇంకా అందని గ్రామాలకు త్వరలోనే అందిచనున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పల్లెల్లో హరితహారం కార్యక్రమంతో పాటు పల్లె ప్రకృతివనా లు ఏర్పాటు చేసి గ్రామాలకు అందలను తీసుకొచ్చామనన్నారు.మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వార చెరువులలో పీటిక తీయడం వల్ల ఎక్కువనీరు నిలిచి భూగర్భ జలాలు పెరిగాయని గుర్తుచేశారు.నియోజకవర్గంలో నూత నంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలకు సైతం భవనాలను మంజూరు చేయిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగ విజయవెంక టరామిరెడ్డి, హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానససుభాష్,మార్కెట్ కమిటి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట రామిరెడ్డి పాల్గోన్నారు.

**ఐఏఎస్ వెంకటనర్సింహ్మారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ**

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలకేంద్రానికి చెందిన ఐఏఎస్ వెంకటనర్సింహ్మారెడ్డి మాతృమూర్తి జానాబాయ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మండల పిఆర్‌టియు సంఘం అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆదరాసుపల్లి శశిధర్‌శర్మతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జానాబాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**ప్రత్యేక తరగతులను పరిశీలించిన ఎమ్మెల్సీ**

మునిగడప ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధమై లక్ష్యంతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి వంటేరు సుధాకర్‌రెడ్డి, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్న శ్రీనివాస్‌రెడ్డి, పిఆర్‌టియు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుద్ద బాలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యచికిత్సకు ఆర్థికసాయం: మంత్రి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేదలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికసాయం అందుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 12వ వార్డుకు చెందిన ఇద్దరికి ఆదివారం మంత్రి ఎల్‌ఓసీ ఉత్తర్వులను అందజేశారు. అంబేద్కర్‌నగర్‌కు చెందిన శ్రావణి అనే యువతీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఖర్చులు అధికం కావడంతో స్థానిక కౌన్సిలర్ మేకల పద్మారావు చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్‌కు తెలియజేయడంతో ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు రూ. 2.50లక్షలు వైద్యంకు చెల్లించేందుకు ఎల్‌ఓసీ మంజూరు కాగా ఆమెకు అందజేశారు. అంబేద్కర్ నగర్‌కు చెందిన ఎం.రాజేశ్‌కు వైద్య ఖర్చుల కోసం సీఎం ఆర్‌ఎఫ్ నుంచి రూ.1.25 లక్షలు మంజూరు కావడంతో ఆయన కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసరా, కళ్యాణలక్ష్మి, షాదీముభారక్, సీఎం ఆర్‌ఎఫ్ పథకాల ద్వారా కులమతాలకు అతీతంగా ఆర్థికసాయం అందిస్తుందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌లో ఆదివారం ఎల్లమ్మకాలనీకి చెందిన సోమచారికి సీఎం ఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.23,500ల చెక్కును ఆమె అందజేశారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న పేదలకు సీఎ ం ఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థి క సాయం అందుతుందని సర్పంచ్ పేర్కొన్నారు.చౌదరిగూడ వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## సంత్‌గాడ్గే బాబా 147వ జయంతి

**ఘట్‌కేసర్, ఫి బ్రవరి 26, ప్రభాతవార్త:** అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అణగారిన వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా పదవులు సిద్ధిస్తున్నాయని బిజెపి గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాథ్‌నాయక్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి 98వ వారం నిత్య పూలమాళ కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా పీబీఐ సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాథ్‌నాయక్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అరి ్పంచారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, నల్లగారి నర్సింహ్మా, తోక బాలయ్య, రాజేశ్‌కుమార్, బొడ్డు నర్సింగ్‌రావు, కొల్నఉరి నవీన్‌కుమార్, రాథోడ్ కృష్ణ, వై.వెంకటేశ్వర్‌రావు, రూపేశ్‌కుమార్, ఎం.అనిల్‌కుమార్, పాల్గొన్నారు.

**కాల్షియం లోపంపై టొరెంట్ ఫార్మా బీషెల్‌కాల్ స్ట్రాంగ్ ప్రచారం**

భారతదేశంలో సుప్రసిద్ధ ఫార్మాబ్రాండ్లలో ఒకటైన టొరెంట్ ఫార్మా స్యూటికల్స్ లిమిటెడ్ ఇటీవల తమ మొట్టమొదటి 12 వారాల పాటు జరిగే సుదీర్ఘమైన ప్రచారాన్ని టీవి మరియు డిజిటల్ మీడియా కోసం విడుదల చేసింది. ఈ ప్రచారం బీషెల్‌కాల్ స్ట్రాంగ్ ద్వారా ఈ ఫార్మా సంస్థ తమ బ్రాండ్ షెల్‌కాల్ 500 మార్కెట్ లీడర్‌గా వెలుగొందడం గురించి చెప్పడంతో పాటుగా డాక ర్లు సూచించిన 1 కాల్షియం సప్లిమెంట్‌గా మారడాన్ని వెల్లడిస్తుంది.ఈ ప్రచారంద్వారా ఒకరి కాల్షియం అవసరాలను సైతం తీర్చుకోవాల్సిన ఆవశ్యకత పట్ల అవగాహన కల్పి స్తారు.

## వరదరాజస్వామి దేవాలయ నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయాలి

**-ఆలయ భూములు కబ్జా కాకుండా చూసుకోవాలి**
**-సిఎంఓ కార్యాలయ అధికారి భూపాల్‌రెడ్డి**



వరదరాజస్వామి ఆలయాన్ని పరిశీలిస్తున్న సిఎంఓ కార్యాలయ అధికారి భూపాల్‌రెడ్డి

**మర్కుక్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):** వరదరాజస్వామి దేవాలయ నిర్మాణ పనులు వేగం గా పూర్తిచేయాలని సిఎంఓ కార్యాలయ అధికారి భూపాల్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలో నివర్ధరాజ్‌పూర్ గ్రామంలో గల వరదరాజస్వామి ఆలయం, కాకతీయుల కాలంలో నిర్మించిన దేవాలయం శిథిలావస్థకు చేరుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పురాతన దేవాలయాల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నందున ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి వ్యవసాయ క్షేత్రానికి అత్యంత సమీపంలో గల వరదరాజస్వామి ఆలయాన్ని సంరక్షణ చర్యలు తీసుకోవాలని గతంలోనే రూ.10 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. సిఎం ఆదేశాల మేరకు సిఎంఓ కార్యాలయ అధికారి భూపాల్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్‌తో కలిసి ఆదివారం ఆలయ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముందుగా ఆలయంలో తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం మొత్తం కలియతిరిగారు. గర్భగుడిపై నిర్మించే గోపురం పైకి ఎక్కి చూశారు. శిథిలావస్థకు చేరుకున్న రాళ్ళను తొలగించాలని, గర్భగుడి గోపురం ఎత్తు ముందు ధ్వజస్తంభం కంటే ఎత్తు ఎక్కువ ఉండేలా అమర్చాలన్నారు. పనులు నత్తనడకన సాగుతున్నందున అసహనం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ ఏజెన్సీ అధికారి దాస రవీందర్, ఆర్కిటెక్చర్ ఆనంద్‌సాయి, ఆర్‌అండ్‌డబ్ల్యూ అధికారులు మ్యాప్‌ను చూపిస్తూ గుడిలో జరిగే పనుల గురించి వివరించారు. గర్భగుడి బయట చుట్టూ ఉన్న మండపం పూర్తిస్థాయిలో శిథిలమైనందున తొలగించాలన్నారు. కానీ ప్రహారీ గోడ మాత్రం మరమ్మతులు చేయాలన్నారు. ఆలయ నిర్మాణ ఏజెన్సీ అధికారి దాస రవీందర్‌ను నిర్ణీత గడువు లోపల అత్యంత నాణ్యమైన పద్ధతిలో ఆలయ వాస్తులో ఎలాంటి దోషాలు రాకుండా త్వరగా వేగంగా పూర్తి కావాలన్నారు. అర్కిటెక్చర్ ఆనంద్‌సాయి ఈ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ త్వరగా పూర్తి చేయించాలన్నారు. వరదరాజస్వామి వారి బ్రహ్మోత్సవాలు సమయం దగ్గర పడుతున్నందున ఒక్కో పనికి ఒక్కో టీం చొప్పున కూలీలను తెప్పించి పని చేయించాలని ఏజెన్సీ అధికారికి తెలిపారు. అన్ని పనులు పూర్తి చేశాక లోపల ఎలాంటి రాళ్ళు రప్పలు, ఇతర సామాగ్రి ఉండకుండా శుభ్రంగా అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అలాగే ఆలయ మాన్యం భూమి 128 ఎకరాలు వరదరాజస్వామి వారి పేరు మీదనే గ్రామ కంఠం మరియు ధరణిలో ఉండగా భూమి ఎవరూ కబ్జా చేసుకోకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. అనంతరం గ్రామంలో రూ.2 కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న ఆర్చ్ కమాన్, హనుమాన్ దేవాలయం, పెద్దమ్మ ఆలయం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ పొలిమేరలో రోడ్డుపై ఆర్చ్ కమాన్‌ను నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించారు. కమాన్ కింది నుండి పెద్ద పెద్ద వాహనాలు సైతం వెళ్ళేలా నిర్మించాలని సూచించారు. అలాగే హనుమాన్ దేవాలయం, పెద్దమ్మ ఆలయం కూడా త్వరగా పూర్తి చేయాలని నిర్మాణ ఏజెన్సీ శిల్ప కళ బాలసుబ్రహ్మణ్యంకు తెలియజేశారు. వీరితో పాటు ఎఫ్‌డిసి చైర్మన్ వం టేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, ఆర్‌అండ్‌డబ్ల్యూ ఎస్‌ఈ బసంత్‌నాయక్, ఈఈ సుదర్శన్‌రెడ్డి, డీఈ బాలప్రసాద్ పాల్గొన్నారు.



కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన ఎమ్మెల్యే, చైర్మన్

## అమీన్‌పూర్ మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి

మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**
ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో అమీన్‌పూర్ మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మినగర్ కాలనీ, గ్రీన్ మెడోస్ కాలనీలలో ఒకకోటి 15లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసిరోడ్లు, 2వ వార్డులో 30లక్షల రూపాయలతో చేపట్టనున్న కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి శంఖుస్థాపన చేశారు. అనంతరం రెండవ వార్డులో 10లక్షల రూపాయలతో నిర్మించిన పార్క్, 30లక్షల రూపాయలతో చేపట్టిన మహిళా సమాఖ్య భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి ఏర్పడిన మూడు సంవత్సరాలలోనే అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ప్రతి వార్డులో మౌళిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే సహకారంతో పెద్ద చెరువు కట్టపై మహానీయుల విగ్రహాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, కమీషనర్ సుజాత, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత, మెరుగైన వేతన ఒప్పందాలు సిఐటియుతోనే సాధ్యం

-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.మల్లికార్జున్



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్

**గజ్వేల్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**
ఉద్యోగ భద్రత, మెరుగైన వేతన ఒప్పందాలు సిఐటియుతోనే సాధ్యమని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం ప్రజ్ఞాపూర్ పరిధిలోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు, మెరుగైన వేతన ఒప్పందం సిఐటియుతోనే సాధ్యమని, మార్చి 2న జరిగే ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దువ్వల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, బండ్ల స్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.నర్సింలు, కుతుబొద్దీన్, రంగారెడ్డి, మల్లయ్య, వెంకట్‌రావు, కృష్ణ, శివయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి వ్యవసాయ సబ్ మార్కెట్ ఏర్పాటు చేసిన ఘనత ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌దే

-బిఆర్ఎస్ అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు

**అక్కన్నపేట,ఫిబ్రవరి26,ప్రభాతవార్త**

అక్కన్నపేట మండలానికి వ్యవసాయ సబ్ మార్కెట్ ఏర్పాటు చేసిన ఘనత ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కే దక్కుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు అన్నారు.ఆదివార ం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్కన్నపేట మండల అభివృద్ధి కోసం శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ చేస్తున్న కృషికి మండల ప్రజలు ఎప్పటికి కట్టుబడి ఉంటారన్నారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు, ముఖ్యమంత్రి కేసీఆర్‌ల సహకారంతో కొద్దిరోజుల్లోనే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తికాబోతుందని,ప్రాజెక్టు పూర్తియితే నియోజకవర్గంలోని రైతులు బంగారం లాంటి పంటలు పండిస్తూ సుఖసంతోషాలతో ఉంటారన్నారు. ఎమ్మెల్యే సతీష్‌నాయకత్వంలో అక్కన్నపేట మండలం ఊహించని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు.

## కొమురవ్వ మరణం సీపీఐకి తీరని లోటు

-సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**అక్కన్నపేట, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకురాలు,అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాజయ్య భార్య కొమురవ్వ మరణం ఆ పార్టీకి తీరని లోటు అని పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు.ఆదివారం రోజున ఆమె మరణించిన విషయం తెలుసుకున్న ఆయన అంత్యక్రియలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల భాస్కర్,ఎడల వనేష్, కొయ్యడ సృజన్‌కుమార్,శ్రీనివాస్,జేరిపోతుల జనార్ధన్,సదాశివ,బెక్కంటి సంపత్,పర్శరాములు,తిరుపతి,శ్రీనుతో పాటు తదితరరులు పాల్గొన్నారు.

## జగదేవ్‌పూర్‌లో నేటి నుండి కంటి వెలుగు కార్యక్రమం

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో నేటి నుండి ప్రారంభం అవుతుందని జగదేవ్‌పూర్ పిహెచ్‌సి వైద్యాధికారి సత్యప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం అందించే ఉచిత అద్దాలు పొందాలని తెలిపారు. అలాగే శస్త్ర చికిత్స అవసరమున్న వారికి ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడుతుందని, శని, ఆదివారం క్యాంపు నిర్వహించడం జరగదని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రచారం

**గజ్వేల్, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):**
త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో గల పార్థివేశ్వరాలయం వద్ద త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మజ్ఞానము తెలియుటయే మానవ జీవిత లక్ష్యము, శరీర యంత్రాంగ నిర్మాణ విధానము తెలియజేయు సాంఖ్యము భగవద్గీతలో ముఖ్యమైన ఘట్టం అని, దాని ద్వారా పాప పుణ్య ముల మూలం తెలుసుకొనుటతో ప్రతి కార్యం నుండి వచ్చు కర్మను అంటకుండా ఉండే విధానం ఏర్పడుతుందని తెలియజేశారు. అందులకు సరళమైన భాషలో లిఖించబడిన త్రైత సిద్ధాంత భగవద్గీత సామాన్యులు కూడా తెలుసుకొని ఆచరణ చేయు యోగ్యత కలిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ప్రతినిధులు దేవేందర్, పంచాక్షరీ, శంకర్, లక్ష్మినారాయణ, లింగస్వామి, నరేష్, బుచ్చిబాబు, సాయిరాజ్, ఉపేందర్, ప్రసాద్, రాము, లత, ధనలక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

**క్రోమా మ్యాజికల్ సమ్మర్‌తో మ్యాజిక్‌ను తెరవండి**

భారతదేశపు మొట్టమొదటి ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ టాటా గ్రూప్‌నకు చెందిన క్రోమా తమ అత్యంత ఆసక్తిగా అధిక ఎదురు చూస్తోన్న సమ్మర్‌సేల్‌ను ప్రకటించింది.ఇది వినియోగదారులకు ఎక్కువ ఆఫర్లను హూ మ్ అప్లయెన్సస్‌పై అందిస్తుంది. ఎండ వేడిమి ఈ సారి ఎక్కువగా ఉంటుందనే అంచనాలతో పాటుగా ఈ సారి ఎండలు కూడా ముందే రావడం ఉక్కపోత ఉష్ణోగ్రతుల వంటివి ఈ వేసవి అమ్మకాలతో తమ ఇళ్లను ఎండ వేడిమి అధిగ మించేందుకు సిద్ధమయ్యేలా చేసేందుకు తోడ్పడతాయి. శ్రేణి ఎయిర్ కండీషనర్లు, రూమ్ కూలర్లు రిఫ్రిజిరేటర్లపై 45 శాతం వరకూ తగ్గింపును వినియోగదారులు ఈ సమ్మర్ సేల్‌లో భాగంగా పొందవచ్చు.

## ధరణి వాస శతకం, సాయినాథ శతకం పుస్తకాల ఆవిష్కరణ


పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కసిరెడ్డి వెంకట్‌రెడ్డి

సైఫాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో మండల గురునాధం రచించిన 'ధరణి వాస శతకం', ఎల్లికంటి జ్ఞానప్రసూన శర్మ రచించిన 'సాయినాథ శతకం' (పద్య ప్రసూనాలు) పుస్తకాలను ఆదివారం రవీంద్రభారతిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వాచార్యులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు ఆదర్శంగా ఉండాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా కవిత్వం రాయాలని సూచించారు. కవికి ఎంతో శక్తిగల అవకాశం ఉందని మానసిక వికాసంలోకి కవి వెళ్ళి మంచి కవితలు రాయాలని కోరారు. గురునాధం తన తల్లిని, గురువును అదర్శంగా తీసుకుని తన కవిత్వాన్ని అద్భుతంగా రచించారని కొనియాడారు. ధరణి అంటే భూమని ఆ భూమి చక్కగా ఆయన వర్ణించారని తెలిపారు. ప్రసూనశర్మ భక్తి ప్రభోదలతో చాలా అద్భుతంగా పద్యాలను రచించారని, అధ్యాత్మిక పరమైన అంశాలను ఆమె ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ సభకు దోరవేటి చెన్నయ్య అధ్యక్షత వహించగా సభలో డా.డి.చంద్రశేఖర్‌రెడ్డి, డా.ఏనుగు నర్సింహారెడ్డి, చింతకుంట జగదీశ్, శానిమోని నర్సింహులు, గోపాల్‌జీ, బాలసరస్వతి, కోరెంక యాదయ్య, బసవోజు సుధాకరాచారి, చైతన్య సమితి వ్యవస్థాపకుడు బడేసాబ్, రచయితలు గురునాధం, జ్ఞానప్రసూనశర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి రాజీనామా చేసిన సదాకేశవ రెడ్డి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సదాకేశవ రెడ్డి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవ రెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేసి కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉంటానని తెలిపారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేశవ రెడ్డి మాట్లాడుతూ 18 నెలల క్రితం ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరడం జరిగిందన్నారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో పార్టీ గుర్తులు లేకుండా ఇండిపెండెంట్ గుర్తులతో ఎన్నికలు జరుగుతాయన్నారు. 2006 నుంచి కంటోన్మెంట్ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. తాను చేసిన సేవలను గుర్తించి 2015లో జరిగిన బోర్డు ఎన్నికల్లో బారీ మెజార్టీతో 2వ వార్డు ప్రజలు గెలిపించారన్నారు. బోర్డు ఉపాధ్యక్షునిగా పనిచేసి వంద కోట్ల రూపాయల వ్యయంతో రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వచ్చే బోర్డు ఎన్నికల్లో 2వ వార్డు నుంచి తన భార్య, 3వ వార్డు నుంచి తాను ఎన్నికలో బరిలో నిలిచి విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డుకు చెందిన నాయకులు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాయన్న సేవలు మరువలేనివి : జయప్రకాశ్


బొల్లారంలో ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న జయప్రకాశ్ తదితరులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సాయన్న చేసిన సేవలు మరువలేనివని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాశ్ తెలిపారు. ఆదివారం బొల్లారంలో ఎమ్మెల్యే సాయన్న సంతాప సభలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ ఆధ్వర్యంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఎమ్మెల్యే సాయన్న సేవలు మరువలేనివి : టీ.ఎన్.శ్రీనివాస్**

కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు, అభివృద్ధికి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే సాయన్నకే దక్కిందని బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. బిఆర్ఎస్ నేత సదానంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మారేడ్‌పల్లిలోని డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు సురవి శ్యామ్ సుందర్ రెడ్డి, రాజు, శిరీస్, సాయికుమార్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఎల్.హరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక్‌నగర్ డివిజన్‌లో స్ట్రీట్ కార్నర్ సమావేశం

నేరేడ్‌మెట్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: బీజెపి పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్ట్రీట్ కార్నర్ సమావేశం ఆదివారం వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో శక్తి కేంద్రం ఇన్‌చార్జి, బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మతి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తుందని తెలిపారు. ప్రాజెక్టుల పేరుమీద ఎన్నో వేల కోట్లు దోచుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో ఎంతో మంది నిరుద్యోగులు ఉన్నారని వారికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు విడుదల చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు గౌలికర్ ఆనంద్, మంగేష్, మణిరత్నం, సంతోష్, శంకర్‌గౌడ్, సంతోష్ చారి, రాము, అజయ్, అనిల్, సర్వేష్ యాదవ్, మహిళా నాయకురాళ్ళు అంజలి, మహేస్, సంతోష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై కూడా ఉంది



చంద్రాగార్డెన్‌లో జెనెక్స్ పాఠశాల వార్షికోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై కూడా ఉందని కార్పోరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. గాయత్రి నగర్‌లోని జెనెక్స్ స్కూల్ 5వ వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతికా కార్యక్రమాలు నాటికలు పాటలతో అలరించారు. విద్యార్థులకు పాఠశాలలో ఆటల పోటీలు క్విజ్ కాంపిటీషన్, నిర్వహించగా వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కార్పోరేటర్ బహుమతులను ప్రశంస పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికపుడు క్రమశిక్షణలతో కూడిన విద్యను అభ్యసించడంతో పాటు ప్రస్తుత తరుణంలో కొత్త తరహాలో మేదాశక్తిని పెంపొందించుకునే విదంగా ఈపోటీ ప్రపంచంతో పోటీ పడే విధంగా ఎంతో విజ్ఞానంతో ముందుకు వెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బి.శ్రీలత, సియివో బి.జితేందర్, మానేజింగ్ డైరెక్టర్ మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి : ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి


మల్లేష్ యాదవ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి

నాచారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: యాదవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. కొమురవెల్లి మల్లన్న దేవాలయ పాలక మండలి సభ్యులుగా నియమించబడిని ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్‌కు ఆత్మీయవ సన్మాన కార్యక్రమానికి ఆదివారం నాచారంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్ కొమురెల్లి మల్లన్న పాలకమండలి సభ్యులుగా నియమించేందుకు బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి చేసిన కృషి గొప్పదని ఆయన నియామకం గురించి మంత్రి హరీష్ రావు తనకు ఫోన్ చేసి అడిగారని తాను మల్లేష్ యాదవ్‌కు ఇవ్వమని చెప్పడం జరిగిందన్నారు. బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే మల్లేష్ యాదవ్ పాలకమండలి సభ్యులుగా నియమించబడటం సంతోషం అన్నారు. బిఎల్ఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో నియోజక వర్గంలో ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, అల్లాడి కృష్ణ, బాలయ్య యాదవ్, సర్వసత్తయ్య యాదవ్, విఠల్ యాదవ్, బిక్షపతి యాదవ్, శ్రీశైలం యాదవ్, సంపత్, జనార్ధన్, నరసింహ్మా యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారుతోంది

### డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్


ఉచిత ఈఎన్‌టీ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్తః నిరుపేదలకు వైద్య సదుపాయాలను కల్పించేందుకు నిత్యం కృషి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ అన్నారు. సీతాఫల్ మండిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత ఈఎన్‌టీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారిన నేపధ్యంలో పేదలకు సైతం వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సామలహేమ, కందిశైలజ, సుంకు రాంచందర్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్తః నగరంలో గత కొంత కాలంగా ఆటో డ్రైవర్‌ల జీవన ప్రమాణాలు సన్నగిల్లుతున్నాయని ఏఐటీయూసీ ఆటోయూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఉమర్‌ఖాన్ అన్నారు. సికింద్రాబాద్ రేతిఫైల్ బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆటోస్టాండ్‌ను ప్రారంభించారు. 50 మంది ఆటోడ్రైవర్‌లు ఆటోయూనియన్‌లో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ నగరంలో కొన్ని కొత్తకొత్త రవాణ సేవలు అందుబాటులోకి వస్తుండడంతో ఆటో డ్రైవర్‌లు ఇబ్బందులు పడాల్సివస్తోందని అన్నారు. ఆటో డ్రైవర్‌లు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో దృష్టిసారించి ప్రయాణికుల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యాక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. వెంకటేశం, మల్లేష్, లతీఫ్, హరిదర్శన్, లక్ష్మణ్, ఆంజనేయులు, హనుమంతరావు, సంతోష్, అజయ్, ఇర్ఫాన్, జితేందర్, లక్ష్మణ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అడిక్‌మెట్ డివిజన్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి మందిర యాగశాల పునర్‌నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా ముఠాగోపాల్ హాజరై ఆలయంలో హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహా, డివిజన్ కార్యదర్శి సురేందర్, రమేష్, శ్యామల, అనురాధ, శ్యామ్‌సుందర్ చిట్టి, కొండపల్లి మాదవ్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### గాంధీనగర్‌లో ప్రధానమంత్రి మోదీ మన్‌కీబాత్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి ఆదివానం తన రేడియో కార్యక్రమం 'మన్‌కీ బాత్' దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే కార్యక్రమాన్ని ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని గిరినగర్ బస్తీలో స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌తో కలిసి స్థానికులు విన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్ కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, స్థానిక నేతలు శ్రీకాంత్, ఉమేశ్, మహమూద్, సాయి కుమార్, తరుణ్‌యాదవ్, రాజు, హనుమంతు, విజయలక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్


కార్యక్రమంలో పాల్గొన్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ కోరారు. పేదలకు ఎక్కడైతే ఆరోగ్యసేవలు అందవో ఆ ప్రాంతంలో వైద్యసేవలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం గాంధీనగర్‌లోని జనప్రియ అబోడ్స్ అపార్ట్‌మెంట్‌లో షెనాయి హాస్పిటల్ ప్రతినిధి సురజ్ ఉత్తమ్, ఎం.మశ్చేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు డాక్టర్ పద్మశ్రీధర్, డాక్టర్ సుఖ్వీంధర్ బింద్రా, డాక్టర్ యోషిత, డాక్టర్ నేహా పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించి వైద్య సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నగర పూర్వ అధ్యక్షుడు ఎ.పావనీ వినయ్‌కుమార్, మురళీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంఘ సేవకులు వెంకటేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు


జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులతో మాట్లాడుతున్న వెంకటేష్‌గౌడ్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త: సామాజిక కార్యకర్త, సంఘ సేవకులు, ఎంవీఆర్ గ్రూపు చైర్మన్ మూల వెంకటేష్‌గౌడ్ జన్మ దినం సందర్భంగా ఆదివారం అభిమానులు, శ్రేయోభిలాషులు గచ్చిబౌలిలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక లకు రాజకీయ నాయకులు, సంఘ సేవకులు ఇతర రంగాల ప్రముఖులు వెంకటేష్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ వెంకటేష్‌గౌడ్ చేసిన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.

## సాయి బాలాజి టౌన్ షిప్ ఫేజ్-2 సంక్షేమ సంఘం ఎన్నిక


కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

సైదాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: అల్మాస్‌గూడ శ్రీ సాయి బాలాజి టౌన్ షిప్ ఫేజ్-2 సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బీరం మధుకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి ముకుందరెడ్డి, ఉపాధ్యక్షులుగా వి.సుకన్య, కోశాధికారిగా జి.రవీ ందర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సాయి బాలాజి టౌన్ షిప్ ఫేజ్-2లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

**రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వెంకటరెడ్డి**

సాగర్ రింగు రోడ్డు సమీపంలోని రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుత్త శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోమటిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జి.నర్సిరెడ్డి, కోశాధికారిగా కె.అంజిరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా కె.గోపాల్‌రెడ్డి, ఎల్.నారాయణరెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ రెడ్డి కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.రాజిరెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌గుప్తా, రమేష్, అశోక్‌గౌడ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ హాయత్‌నగర్ ద్వారా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం


సమస్యలు తెలుసుకుంటున్న శ్రీధర్‌గౌడ్

హాయత్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కాలనీల సమస్యలను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ హాయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్ అన్నారు. గుడి మార్నింగ్ హాయత్‌నగర్ కార్యాక్రమం ద్వారా కాలనీలలో పర్యటించి పెండింగ్ సమస్యలను తెలుసుకుని అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంలో భాగంగా ఆదివారం శ్రీధర్‌గౌడ్ దుర్గానగర్ కాలనీలో పర్యటించారు. ఈసందర్భంగా కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు తాగునీటి పైప్‌లైన్ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, విద్యుత్ స్థంభాలు సైతం అవసరం ఉన్నాయని కాలనీవాసులు వివరించారు. సమస్యలను ఎమ్మెల్యేకు వివరించి సాధ్యమయినంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పారంద రమేష్, ద్యాగల రాకేష్‌కుమార్, కాలనీ ప్రతినిధులు శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఉప్పల్ ఆటో డ్రైవర్స్‌అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రమోద్

ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఉప్పల్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా బిజెపి మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ క్యాదరి ప్రమోద్ కుమార్ ఎన్నికైయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో ఆటో యూనియన్ కమిటిని ఎన్నుకున్నారు. ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా సలీమ్, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఆశు, నయిమ్, జగదీష్, సంయుక్త కార్యదర్శిగా సద్దాం, అడ్వయిజర్‌గా ఖదీర్, ఎర్ర నరసింహా, సడక్, హంజా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని క్యాదరి ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## మోడీ మన్‌కీబాత్‌ను వీక్షించిన బిజెపి నేతలు

ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఆదివారం హబ్సిగూడ డివిజన్‌కు చెందిన పలువురు బిజెపి నేతలు వీక్షించారు. డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు సంజయ్‌పటేల్, సుమన్‌రావు, రవీందర్‌రెడ్డి, రంగ రవి, హేమంత్ మూలే, ప్రవీణ్ తదితరులు పాల్గొని ప్రధాని మోడీ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

హాయత్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: నేటి యాంత్రిక జీవనంలో ప్రతిఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని హాయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని రాఘవేంద్రకాలనీలో కాలనీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంపును ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం చూపుతోందని, కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్రం ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోందని తెలిపారు. కానా రాష్ట్ర ప్రభుత్వం వాటిని పేదలకు అందకుండా అడ్డుపడుతోందన్నారు. వైద్యం అందక ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోరాదన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులు సామాజిక సేవా దృక్పదంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి చిన్న, నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, గంగాని శ్రీను పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో ఉచిత గుండె వైద్య శిబిరం

వనస్థలిపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: వనస్థలిపురంలోని శ్రీకృష్ణ ఎండో అండ్ డయాబెటిక్ సెంటర్‌లో యశోద హాస్పిటల్ సోమాజిగూడ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో ఉచితంగా కార్డియాలజీ కన్సల్టేషన్, 2డి ఎకో, ఈసీజీ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఇందులో 100 మంది కన్సల్టేషన్ సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో కార్డియాలజీ నిపుణులు డా.జగదీష్ మాదిరెడ్డి, శ్రీకృష్ణ ఎండో అండ్ దయాబెటిక్ సెంటర్ ఎండీ డా.జె.నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## టిడిపి యువగళం పాదయాత్ర సిడి ఆవిష్కరణ



తెలుగుదేశం పార్టీ సిడి ఆవిష్కరిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు, అశోక్‌కుమార్‌గౌడ్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మల్కాజిగిరి టిడిపి నేత కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన టిడిపి యువగళం సిడిని ఆదివారం టిడిపి అధినేత చంద్రబాబు అవిష్కరించారు. ఈ మేరకు టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు, మల్కాజిగిరి టిడిపి అధ్యక్షుడు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఇంటింటికి వెళ్లి బొట్టు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ అధ్యక్షుడు తిక్క ప్రకాష్, హరికృష్ణ పాల్గొన్నారు.

## నిరంతర నిఘా సీసీ కెమెరాలతోనే సాధ్యమవుతుంది : మహేందర్‌గౌడ్



ఓంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : నిరంతర నిఘా ఒక్క సీసీ కెమెరాలతోనే సాధ్యమవుతుందని, ప్రజలందరూ తమ ఇళ్లు, కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం కిస్మత్‌పూర్‌లోని ఓంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుధార్(ఆజీ ఆర్మీ జవాన్) ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100.మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందన్నారు. గత ఐదారేళ్లుగా హైదరాబాద్ మహానగరం, దాని శివారు ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు పెరగడంతో క్రైమ్ శాతం 70.శాతం వరకు తగ్గిందన్నారు. దొంగలు, నేరగాళ్లు ఎక్కడ సీసీ కెమెరాలుంటే అక్కడ నేరాలు చేస్తే పట్టుబడిపోతామన్న భయంతో అటువైపుకు రావడం లేదన్నారు. అనేక నేరాల చిక్కుముళ్లు సీసీ ఫుటేజీల ద్వారా పోలీసులు విప్పారని, నేరగాళ్లకు శిక్షలు పడేలా చేశారని వివరించారు. కోటి రూపాయలు పెట్టి ఇళ్లు కొని కేవలం రూ.20.వేలు వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంలో మనం కక్కుర్తి పడుతుంటామని, మన భద్రత కోసం సీసీ కెమెరాలు ప్రజలందరూ విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంచేందుకు మావంతు పూర్తి సహకారం అందిస్తామని మేయర్ మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. అనంతరం డిసిపి వెంకట్‌రాములు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ అహర్నిషలు కష్టపడుతుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలు విధిగా ఇళ్ల, ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరమన్నారు. ఇళ్లకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇంట్లో విలువైన బంగారు నగలు, ఇళ్ల డాక్యుమెంట్లు, నగదు ఉంచవద్దని, లాకర్లలో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్ శ్రీలతగౌడ్, డిఐ పవన్ కుమార్, ఎస్.ఐ ఖలీల్ పాషా, సుధార్, నదీం, నరేందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలోనే సమస్యలు పరిష్కారం: సామ రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: బిజెపి కార్పొరేటర్ల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ కొత్తపేట డివిజన్ ప్రజయ్‌నివాస్ పేస్ 2కాలనీలో జరిగిన సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గతంలో వేసిన డ్రైనేజ్‌లైన్ పాడైపోయి ఎంతో ఇబ్బందులకు గురవుతుండటంతో శాశ్వత పరిష్కారంగా నూతన డ్రైనేజ్‌లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కాలనీని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, ఐమాక్స్ లైట్స్ త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. కాలనీలో కబ్జాలకు గురవుతున్న భూమిని కాపాడి తెలంగాణ పార్క్ ఏర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిమినేటి జంగారెడ్డి, యాప్పల్‌గౌడ్, సుందర్‌నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, సాయినాథ్‌గౌడ్, ఉపేందర్‌సింగ్, సైదుకు, గట్టు మహేష్, వెంకట్‌రెడ్డి, సాయి నర్సింహ, రైక శ్రీనివాస్ పాల్గొన్నారు.

**కేంద్ర నిధులను పక్కదారి పట్టిస్తున్న కేసీఆర్: రాణి రుద్రమదేవి**

కేంద్రం రాష్ట్రానికి అందిస్తున్న నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకురాలు రాణిరుద్రమదేవి, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి ఆరోపించారు. ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ సిరినగర్ చిత్రలేఔట్ కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు 30శాతం రిజర్వేషన్ అందిస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని గుర్తుచేశారు. మీకుటుంబ ఫామ్ హౌస్‌ల కోసమేనా తెలంగాణను తెచ్చుకుంది అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ ను ప్రజలు తరిమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.